క్లుప్తంగా

నటరాజ్ సేవలు అభినందనీయం


నటరాజ్‌ను సన్మానిస్తున్న కలెక్టర్

నల్లగొండ: రెవెన్యూ శాఖలో పలు హోదాల్లో సేవలందించి మంచి అధికారిగా గుర్తింపు పొందిన స్పెషల్ కలెక్టర్ నటరాజ్ సేవలు అభినందనీయమని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన నటరాజ్ పదవీ విరమణ సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం నటరాజ్‌కు శాలువా, బొకే అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, డీఆర్‌ఓ అశోక్ రెడ్డి, చండూరు ఆర్డీఓ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగంలో సేవలే ముఖ్యం


కొండమ్మను సన్మానిస్తున్న అదనపు కలెక్టర్

నల్లగొండ: ప్రభుత్వ సర్వీస్‌లో పదవి ముఖ్యం కాదని, అందించిన సేవలే ముఖ్యమని స్థానిక సంస్థల ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ రాజ్‌కుమార్ అన్నారు. బుధవారం జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ కొండమ్మ పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లా సమాచార శాఖ సహాయ సంచాలకులు యు.వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ సీహెచ్ శ్రీనివాస్, రికార్డ్ అసిస్టెంట్ యాదన్న, సిబ్బంది సహదేవ్, రేణుక, పర్వీన్, ఆనంద్‌లు హాజరై కొండమ్మను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

పేదల కోసం పనిచేసిన మాన్యనాయక్


మాన్యనాయక్‌కు సన్మానిస్తున్న కలెక్టర్

నల్లగొండ: పేద ప్రజల కోసం పని చేసిన వ్యక్తి మాన్యనాయక్ అని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లాలో చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్‌గా, ఇన్‌చార్జ్ ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేసిన మాన్యనాయక్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బుధవారం ఉదయాదిత్య భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్, నూతన సీపీఓ శామ్యూల్, పరిశ్రమల శాఖ జీఎం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ తహసీల్దార్‌గా హరిబాబు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ తహసీల్దార్‌గా ఎన్.హరిబాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఆయన మిర్యాలగూడ తహసీల్దార్‌గా పనిచేశారు. ఇక్కడ పనిచేసిన పి.శ్రీనివాస్ బదిలీ అయ్యారు.

సంక్షేమాధికారులకు సన్మానం

నల్లగొండ: ఎస్సీ, ఎస్టీ సంక్షేమ హాస్టళ్ల గ్రేడ్-1, 2 అధికారులుగా బాధ్యతలు స్వీకరించిన పలువురిని టీఎన్‌జీఓ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం నల్లగొండలో సంఘంలోకి ఆహ్వానించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓ యూనియన్, నల్లగొండ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ నాగిళ్ల మురళి, కార్యదర్శి శేఖర్‌రెడ్డి, సంక్షేమ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు బి.రణదీవె, కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బిషప్‌కు ..

రామగిరి(నల్లగొండ): నల్లగొండ డయాసిస్ పీఠాధిపతిగా సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా బిషప్ ధమన్‌కుమార్‌ను బుధవారం జిల్లా ఐక్య క్రైస్తవ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విశ్వభూషన్, పుష్పనాథం, టీఎస్ క్రిష్టోఫర్, టి.ఎలీషా, రెవరెండ్ డాక్టర్ బి. ప్రవీణ్‌కుమార్, బ్రదర్ ఎస్పీ జయప్రకాశ్, రేఖల భద్రాద్రి, బిషప్ సమర్పణ్‌కుమార్, పసల శౌరయ్య ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నకిరేకల్ : పట్టణంలో మెయిన్ రోడ్డులో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ, మహిళా, యువజన విభాగాల అధ్యక్షులు గజ్జల రామకృష్ణ, వీరవెల్లి రఘునాథ్, రేపాల కల్యాణి, కందగట్ల సంతోష్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు సర్వే

తిప్పర్తి : మండలంలోని మామిడాల గ్రామంలో మండల వ్యవసాయ అధికారి సన్నిరాజు ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన చేశారు. ఇటీవల మామిడాల గ్రామంలో ఇల్లు లేక చెరువు వెంట పూరి గుడిసెలో నివాసం ఉంటున్న కుటుంబాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గుర్తించి వారికి తక్షణ సహాయం అందించారు. ఆ కుంటుబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొల్లెద్దు నాగరాణి అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.


'పది'లో ప్రభుత్వ విద్యార్థుల హవా

నకిరేకల్ : పదో తరగతి పరీక్షల్లో నకిరేకల్ మండలం, పట్టణంలోని ప్రభుత్వ జెడ్పీ, గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని మండల విద్యాధికారి మేకల నాగయ్య బుధవారం తెలిపారు. ఎనిమిది జెడ్పీ హైస్కూళ్లు, రెండు గురుకులాలు ఉండగా తాటికల్, చందుపట్ల, ఓగోడు, కడపర్తి జెడ్పీ హైస్కూళ్లలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. మంగళపల్లి, నోముల, నకిరేకల్ జెడ్పీ, బాలికల జెడ్పీ హైస్కూళ్లలో 92.68 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. మండలంలో రాపోలు ఉపేందర్-551 మార్కులు, మిర్యాల శివ సాయి -540, ఉదరి లోకేష్-540, అయిటిపాముల కౌశిక్ సత్య -539 మార్కులు సాధించారని వివరించారు.


రితిక


రక్షిత

చండూరు : పదో తరగతి ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. మండలంలో 725 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 14 మంది ఫెయిలయ్యారు. మొత్తంగా 98.07 శాతం ఉత్తీర్ణత సాధించారు. పుల్లెంల జిల్లా పరిషత్ పాఠశాలలో కె.రితిక 529 మార్కులు సాధించి మండలంలోని ప్రభుత్వ పాఠశాల్లో టాపర్‌గా నిలిచింది. కస్తూరిబా గాంధీ పాఠశాలలో బి.రక్షిత 524, డి.హారిక 512, సీహెచ్.కల్యాణి 508 మార్కులు సాధించారు. చండూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో ఎస్.మోనిక 505 మార్కులు సాధించింది. బోడంగిపర్తి జెడ్పీహెచ్‌ఎస్‌లో పి.అక్షిత 513 మార్కులు సాధించింది. చామలపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో ఎన్.శివాని 520, ఎన్.సౌమ్య 515, పి.శ్రావణి 507 మార్కులు సాధించారు. బంగారిగడ్డ, పుల్లెంల, చామలపల్లి పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణతను సాధించాయి.


అరవింద్

కనగల్ : పది ఫలితాల్లో కనగల్ మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. మండల వ్యాప్తంగా 338 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 321 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ పద్మ తెలిపారు. 95 శాతం ఉత్తీర్ణత సాధించి సత్తాచాటారు. చినమాదారం ఉన్నత పాఠశాలలో 59 విద్యార్థులు పరీక్షలు రాయగా 59మంది (100శాతం) ఉత్తీర్ణత సాధించారు. దోరెపల్లిలో 11మందికి 11మంది(100శాతం), జి యడవల్లిలో 15మందికి 15మంది(100శాతం), రేగట్టేలో 21మందికి 21మంది (100శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె పేర్కొన్నారు. కురంపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన పులకరం శ్రీకాంత్ 600మార్కులకు గాను 583 సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. ఇదే పాఠశాలకు చెందిన అరవింద్ 600 మార్కులకు గాను 545మార్కులు సాధించి ద్వితీయస్థానంలో నిలిచాడు.

కట్టంగూర్ మండలంలో 96.33 ఉత్తీర్ణత


జి.తేజశ్రీ

కట్టంగూర్ : ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాలల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. మండలంలోని బొల్లేపల్లి, దుగినవెల్లి, కురుమర్తి, పరడ, టీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్(బాలికలు) కట్టంగూర్ పాఠశాలలు 100 శాతం ఫలితాలు సాధించాయి. చిన్నపురి గ్రామంలో గల జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల(చందుపట్ల)కు చెందిన వి.అంజలి 545, కట్టంగూర్(నార్కట్‌పల్లి) గురుకుల పాఠశాలకు చెందిన జి తేజశ్రీ 535, ఈదులూరు హైస్కూల్‌కు చెందిన ఏ.సరస్వతి 516 మార్కులు, అయిటిపాముల బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలకు చెందిన బి శ్రీలత 512 మార్కులు సాధించి మండల టాపర్‌లుగా నిలిచారు. మండలంలోని తొమ్మిది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కస్తూరిబా, ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల, రెండు బాలికల గురుకుల పాఠశాలలకు చెందిన మొత్తం 463 మంది విద్యార్థులకుగాను 446 మంది పాసై 96.33 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎంఈఓ అంబటి అంజయ్య, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , గ్రామస్తులు అభినందించారు.

చిట్యాలలో 99 శాతం ఉత్తీర్ణత

చిట్యాల: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన పదో తరగతి విద్యార్థులు 99 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చిట్యాల ఎంఈఓ పానుగోతు సైదానాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలకు చెందిన 469 మంది విద్యార్థులకుగాను 465 మంది ఉత్తీర్ణత సాధించారు. నేరడ జెడ్పీహెచ్‌కు చెందిన కర్నాటి శృతి 565 మార్కులను సాధించి మొదటి స్థానంలో నిలువగా, గుండ్రాంపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన కంకల శిరీష 540 మార్కులతో ద్వితీయ స్థానంలో, వెలిమినేడు జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన పెంబల్ల దీక్షిత 534 మార్కులతో తృతీయ స్థానం సాధించారు.
30ఎన్‌కెఎల్303: కర్నాటి శృతి(565). నేరడ.జెడ్పీహెచ్‌ఎస్

మునుగోడులో 93 శాతం ఉత్తీర్ణత


పూజిత


తేజస్విని


వైష్ణవి

మునుగోడు: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మునుగోడు మండల విద్యార్థులు 93 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో 8 ప్రభుత్వ పాఠశాలతోపాటు 3 ప్రైవేటు పాఠశాలల్లో మొత్తం 406 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 379 మంది ఉత్తీర్ణులయ్యారు. మునుగోడులోని మహాత్మా జ్యోతిరావు పూలే విద్యార్థినులు నూరుశాతం ఉత్తీర్ణ సాధించడంతోపాటు మండల టాపర్లుగా నిలిచారు. అందులో గేర పూజిత 573 మార్కులు సాధించి మొదటిస్థానంలో నిలువగా ఆవుల తేజస్విని 571 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. తృతీయ స్థానంలో ఆదే పాఠశాలకు చెందిన బూతరాజు దీప, డి.వైష్ణవి 564 మార్కులు సాధించారు. కేజీబీపాఠశాల, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఊకొండి, కిష్టాపురం, కొరటికల్ పాఠశాలల విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు.

కస్తూరిబా విద్యార్థుల ప్రతిభ


వినయవర్షిని


యాజ్ఞిక

తిప్పర్తి: పదో తరగతి ఫలితాల్లో తిప్పర్తి మండల వ్యాప్తంగా 252 మందికి 244 మంది పాస్ అయ్యారు. 96.82 శాతం ఉత్తీర్ణత సాధించారు. కస్తూరిబా పాఠశాల విద్యార్థిని వినయవర్షిని 600 మార్కులకు 562 సాధించి టాపర్‌గా నిలిచింది. ఉన్నత పాఠశాల విద్యార్థిని యాజ్ఞిక 557 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచినట్లు మండల విద్యాధికారి నర్సింహనాయక్ తెలిపారు. ఆదర్శ పాఠశాల, కస్తూరిబా పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి.

నార్కట్‌పల్లి మండలంలో 95.62 ఉత్తీర్ణత

నార్కట్‌పల్లి : పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో నార్కట్‌పల్లి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. మండలంలో 365 మంది విద్యార్థులకు గాను 349 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 95.62 శాతం ఉత్తీర్ణత నమోదయింది. ఎల్లారెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి డి హరిదీప్ 540, నార్కట్‌పల్లి హైస్కూల్‌కు చెందిన పి.మాలతి 515 మార్కుల సాధించి మండలంలో టాపర్‌లుగా నిలిచారు. మండలంలోని ఏపీ లింగోటం, బ్రాహ్మణ వెల్లెంల, మాండ్ర, నార్కట్‌పల్లి, శాపెల్లి ఉన్నత పాఠశాలు 100 శాతం ఫలితాలు సాధించాయి. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎంఈఓ నర్సింహ, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు అభినందించారు.

కేతేపల్లి మండంలో 99.47 శాతం ఉత్తీర్ణత


సుష్మ


శివాని

కేతేపల్లి : మండలంలో పదవ తరగతి వార్షిక ఫలితాల్లో 99.47 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో 9 ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్, కేజీబీవీ, మూసీ గురుకుల పాఠశాలతోపాటు మరో రెండు ప్రైవేటు ఉన్నత పాఠశాలలున్నాయి. మొత్తం 378 మంది పబ్లిక్ పరీక్షలకు హాజరుకాగా 377 మంది ఉత్తీర్ణత సాధించారు. మూసీ గురుకుల పాఠశాల విద్యార్థి వేముల రోహిత్ 562, తుంగతుర్తి హైస్కూల్ విదార్థి ఏర్పుల సుష్మ 549, గుడివాడ ఉన్నత పాఠశాల విద్యార్థి మద్దికుంట్ల శివాని 538, కొర్లపహాడ్ ఆదర్శ పాఠశాల విద్యార్థి జెర్రిపోతుల హారిక 529 మార్కులు సాధించారు.

ఎస్సెస్సీలో 87.16 శాతం ఉత్తీర్ణత


పవిత్ర


శివశంకర్

శాలిగౌరారం: ఎస్సెస్సీ పరీక్ష ఫలితాల్లో మండలంలో 87.16 ఉత్తీర్ణత శాతం నమోదైంది. మండలంలోని 11 జెడ్పీ ఉన్నత పాఠశాలలు, మోడల్‌స్కూల్, కేజీబీవీలతోపాటూ రెండు ప్రైవేట్ పాఠశాల నుంచి మొత్తం 265 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. అందులో 231 మంది ఉత్తీర్ణులయ్యారు. మండలంలో మోడల్‌స్కూల్ విద్యార్థిని పానుగోటి పవిత్ర 535 మార్కులతో ప్రథమ స్థానంలో నిలువగా మాధారంకలాన్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి బత్తుల శివశంకర్ 533 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. మండలంలోని 13 ప్రభుత్వ పాఠశాలల్లో 4 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. వందశాతం ఉత్తీర్ణత సాధించిన వాటిలో చిత్తలూరు, ఇటుకులపహాడ్, మాధారంకలాన్, ఊట్కూరు జెడున్నత పాఠశాలలు ఉన్నాయి. అత్యల్ప ఉత్తీర్ణత శాతం నమోదైన పాఠశాలల్లో భైరవునిబండ(45.45 శాతం), శాలిగౌరారం(52.63 శాతం) జెడ్పీ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి.

పది ఫలితాల్లో మర్రిగూడ విద్యార్థుల ప్రతిభ


సాత్విక


కీర్తన

మర్రిగూడ : మండల వ్యాప్తంగా మొత్తం 9 పాఠశాలల్లో 265 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకాగా 249 మంది విద్యార్థులు పాసయ్యారు. మర్రిగూడ మండలంలో 94శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ బిట్టు శ్రీనివాస్ తెలిపారు. గట్టుప్పల్ మండల పరిధిలోని నామాపురం విద్యార్థిని ఐతగోని కీర్తన 543 మార్కులు సాధించగా మర్రిగూడ మండలంలోని ఆదర్శ పాఠశాలకు చెందిన పగడాల సాత్విక 525 మార్కులు, రమావత్ జశ్వంత్ 524, బోయపల్లి లక్ష్మీప్రసన్న 520 సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రధానోపాధాయులు అభినందించారు.

ఘనంగా సాయి మందిర వార్షికోత్సవం


పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్ : పట్టణంలోని ఐశ్వర్యసాయి ఆలయ 18వ వార్షికోత్సవం, శ్రీ జ్ఞాన సరస్వతీదేవి అమ్మవారి దశమ వార్షికోత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. వేడుకల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మున్సిప్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్ పాల్గొని పూజలు చేశారు. ఆలయ చైర్మన్ వనమా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, ఆలయ ప్రధాన కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి, కోశాధికారి ఉప్పల వెంకటరమణ, ప్రతినిధులు పాల్గొన్నారు.

క్యాంపు కార్యాలయం ప్రజలందరిది


క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు: ఆదునిక హంగులతో పునర్ నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నియోజకవర్గ ప్రజలందరిదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మునుగోడులో ఆధునీకరించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. అంతకు ముందు ఆయన సతీమణి లక్ష్మితో కలిసి తెల్లవారుజామున గృహ ప్రవేశం చేసి పురోహితులతో హోమం నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరినీ ఆహ్వానించి భోజనం ఏర్పాటు చేశారు.

అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వొద్దు

ఇందిరమ్మ ఇళ్లు అనర్హులకు ఇవ్వొద్దని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికారులకు సూచించారు. క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై అధికారులతోపాటు అన్ని మండలాల ముఖ్య నాయకులతో కలిసి మొదటి సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, ఆర్‌డీఓలు, ఆర్ అండ్‌బీ అధికారులు, తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

సంచార పశు వైద్యశాల తనిఖీ

చండూరు: పట్టణ కేంద్రంలో సంచార పశు వైద్యశాలను బుధవారం సంచార పశువైద్యశాల రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ బగీష్ మిశ్రా ఆకస్మిక తనిఖీ చేశారు. అందులోని మందులు, రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట జిల్లా ఇన్‌చార్జ్ మధు, డాక్టర్ మహీధర్‌రెడ్డి, శర్మన్, పైలెట్ లింగస్వామి, చిరంజీవి ఉన్నారు.

బసవేశ్వర జయంతి

నల్లగొండ: పట్టణంలోని బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో బుధవారం మహాత్మా బసవేశ్వరుని జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బసవేశ్వరుని చిత్రపటానికి జిల్లా బీసీ అభివృద్ధి అధికారి ఖాజా నాజిమ్ అలీ అప్సర్ పూలమాలల వేసి నివాళులర్పించారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి


కొనుగోలు కేంద్రంలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

రామగిరి(నల్లగొండ), నకిరేకల్ : అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకుని ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం నల్లగొండ మండలం ఆర్జాలబావి, చందనపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలతోపాటు నకిరేకల్ మండలం గోరెంకలపల్లిలోని చీమలగడ్డ పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోళ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, ఆర్డీఓ వై.అశోక్‌రెడ్డి, డీసీఓ పత్యానాయక్, ఆయా మండలాల తహసీల్దార్లు హరిబాబు, జమీరుద్దీన్, డీటీసీఎస్ జ్యోతి, పీఏసీఎస్ ఇన్‌చార్జ్ సీఈఓ నాగరాజు తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలులో ఇబ్బందుల్లేవు

నల్లగొండ: యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేవని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.

4న నీట్ యూజీ ప్రవేశ పరీక్ష

ఈనెల 4వ తేదీన నీట్ (నేషనల్ ఎలిజిబులిటీ కం ఎంట్రెన్స్ టెస్టు) అండర్ గ్రాడ్యుయేషన్-2025 ప్రవేశ పరీక్ష జరగనున్నందున ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం నల్లగొండ కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రంలో 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 4 పరీక్ష కేంద్రాలు ఎంజీ యూనివర్సిటీలో, మిగతా మూడు కేంద్రాలను నల్లగొండలోని ఎన్జీ, ఉమెన్స్ కళాశాలలు, కేంద్రీయ విద్యాలయంలో ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో 2,048 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 వరకే అనుమతిస్తారన్నారు. నీట్ పరీక్ష పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పోలీస్ భద్రతతోపాటు పరీక్ష నిర్వహించే రోజు కేంద్రాల పరిధిలో పూర్తి బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షపై ఎలాంటి సందేహాలున్నా నివృత్తి చేసేందుకు టోల్‌ఫ్రీ నంబర్ 18004251442ను సంప్రదించాలని సూచించారు.

బొడ్రాయి వార్షికోత్సవం

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో బొడ్రాయి మూడో వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్‌లు మందడి సైదిరెడ్డి, బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, డీఎస్పీ శివరాంరెడ్డి, సీఐలు రాజశేఖర్ రెడ్డి, రాఘవరావు, ఎస్‌ఐలు సైదులు, శంకర్ పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కమిటీ అధ్యక్షురాలు కందుల నిర్మలమ్మ, అభిమన్యు శ్రీనివాస్, దేవుని మలయ్య, దేవుని వెంకన్న, బలరామ్ పాల్గొన్నారు.


బోనాలు సమర్పిస్తున్న మహిళలు

భారీ ఈదురు గాలులతో వర్షం

నకిరేకల్ : మండలంలో బుధవారం రాత్రి భారీ ఈదురుగాలులతో వర్షం కురిసింది. నెల్లిబండలో కొబ్బరి చెట్లపై పిడుగు పడింది. నకిరేకల్‌లోని కడపర్తి రోడ్డులో ఇండస్ట్రీస్ వెళ్లే 11 కేవీ లైన్ విద్యుత్‌కు సంబంధించి రెండు స్తంభాలు నేలకూలి రోడ్డుకు అడ్డంగా పడ్డాయి. పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు తెగిపడడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మండలంలోని కడపర్తి, నోముల, నడిగూడెం, వల్లాభాపురం, చందంపల్లి గ్రామాల్లో గాలి దూమారానికి పండ్లతోటలు నెలకూలాయి. ఆయా గ్రామాల్లో ధాన్యం కోనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాసులపై టార్పిలిన్లు లేచిపోవడంతో ధాన్యం తడిసిముద్దయింది.

శాలిగౌరారం: మండలంలో బుధవారం సాయంత్రం ఉరుములు, ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం కురిసింది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వేల క్వింటాళ్ల ధాన్యం తడిసిపోయింది. మండలంలో 4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు మండల ప్రణాళిక, గణాంక అధికారి రామదాస్ తెలిపారు.వల్లాల గ్రామంలో రెండు హైటెన్షన్ విద్యుత్ స్తంభాలు నేలకూలాయి.

ఎంవీఆర్ విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న ఎంవీఆర్ స్కూల్ చైర్మన్ కొలనుపాక గీతారవికుమార్

నల్లగొండ: పట్టణంలోని ఎంవీఆర్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో అధిక మార్కులు సాధించారు. వి.అక్షితారెడ్డి 600 మార్కులకు 586 మార్కులు సాధించింది. డి.ప్రణయారెడ్డి 571, టి.దీక్షిత్‌రెడ్డి 571, సీహెచ్.మీనాక్షి 570, అఫీఫా యజ్మా 570, బిందు 567, ఎ.అంజలి, ఎం.మనస్విని 563, వెన్నెల 562, స్నేహ 560, సోహెబ్ 558, ముఖేష్‌శ్రీ 557, కిరణ్‌కుమార్ 555 మార్కులు సాధించారు. మరో ఆరుగురు 553 మార్కులు సాధించగా.. 550 మార్కులకుపైగా 16 మంది, 540కి పైగా 19 మంది, 500 మార్కులకుపైగా 78 మంది మార్కులు సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎంవీఆర్ విద్యా సంస్థల చైర్మన్, కరస్పాండెంట్ కొలనుపాక గీతా రవికుమార్, ప్రిన్సిపాల్ మేరెడ్డి రఘునందన్‌రెడ్డి, డీన్ అహ్మద్ అలీ, కళ్యాణం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఏకలవ్య విద్యార్థుల జయకేతనం


శమితారెడ్డి


శ్రీజ


సాయి

నల్లగొండ పట్టణంలోని ఏకలవ్య స్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో అధిక మార్కులు సాధించి సత్తా చాటారు. ఎం.శమితారెడ్డి 600 మార్కులకు 584 మార్కులు సాధించింది. టి.శ్రీజ 580, జి.సాయి 578, ఆర్.ఉషా వైష్ణవి 576, టి. బిందుశ్రీ 573 సాధించారు. జి.లహరి 571 మార్కులు సాధించింది. మరో 20 మంది విద్యార్థులు 550కి పైగా మార్కులు సాధించారు. 89 మంది విద్యార్థులు 500కుపైగా మార్కులు పొందారు. వారిని పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి, మారం శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు.

మాస్టర్స్ స్కూల్ విద్యార్థుల విజయకేతనం


విద్యార్థులను అభినందిస్తున్న మాస్టర్స్ స్కూల్ యాజమాన్యం

నల్లగొండ పట్టణంలోని మాస్టర్స్ హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి విజయకేతనం ఎగరవేశారు. కె.అక్షర 600 మార్కులకు గాను 565 మార్కులు సాధించింది. వై.శివకుమార్ 556, డి.శ్రీరామ్ 510 మార్కులు పొంది విజయం దుందుబి మోగించారు. 500కు పైగా మార్కులు 41 మంది విద్యార్థులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల అధ్యక్షుడు పి.జాన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎ.వెంకటేశ్వర్లు, కరస్పాండెంట్ ఎం.డి.ఫయాజ్, ప్రిన్సిపాల్ ఎ.ప్రభాకర్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

స్రవంతి విద్యార్థుల విజయబావుటా


విద్యార్థులను అభినందిస్తున్న స్రవంతి స్కూల్ కరస్పాండెంట్ రజనీకాంత్

పదో తరగతి ఫలితాల్లో నల్లగొండ పట్టణంలోని స్రవంతి పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. నోమిక 600 మార్కులకు గాను 556 మార్కులు సాధించింది. జి.నియమిత 555, శ్రీలక్ష్మి, ప్రణతి 542, శివసాత్విక్ 538, శ్రీవర్షిణి 538 మార్కులు సాధించారు. 14 మంది విద్యార్థులు 500కుపైగా మార్కులు సాధించారు. పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన ఈ సందర్భంగా మిఠాయిలు పంచుకుని కరస్పాండెంట్ వారణాసి రజనీకాంత్, ప్రిన్సిపాల్ ఎస్.వి.రమణ, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

న్యూస్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం


విద్యార్థులను అభినందిస్తున్న న్యూస్ స్కూల్ యాజమాన్యం

పదో తరగతి ఫలితాల్లో పట్టణంలోని యాట కన్నారెడ్డి కాలనీలో ఉన్న న్యూస్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. జి.వాగ్దేవి 600 మార్కులకు 573 మార్కులు సాధించింది. ఎం.యోజన 569, ఎస్.స్వాతి 564, ఎం.నందకిశోర్‌రెడ్డి 562, సీహెచ్.రేవంత్‌సాయి 560, ఎం.ప్రణతి 559, కె.సాయిప్రసన్న 558, ఎం.జగన్‌మోహన్‌రెడ్డి 554, జి.వివేకానంద 553 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, గంట్ల పద్మ, ప్రిన్సిపాల్ అలుగుబెల్లి తిరుమల్‌రెడ్డి, స్పందన, ఫాతిమా, పర్వతరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, నగేష్, కార్తిక్‌రెడ్డి, లక్ష్మణ్ అభినందించారు.

ఎస్‌పీఆర్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న ఎస్‌పీఆర్ పాఠశాల యాజమాన్యం

పదో తరగతి ఫలితాల్లో పట్టణంలోని ఎస్‌పీఆర్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. 20 మంది విద్యార్థులు 550కి పైగా మార్కులు సాధించారు. జి. సాత్విక్ 600కి 585 మార్కులు సాధించాడు. అఖిల్‌రెడ్డి 577, వి.ఉదయ్‌కుమార్ 564, ఎ.శృతి 564, జె.వినయ్ 562, ఎం.సంజన 562, వర్షిణి 561, అభిరామ్ 561, జె.రేవంత్ 560, సిరిచందన 560, శ్రీజ 560, శర్వాణి 558, శ్రీనిధి 558, సాయి ప్రజ్ఞాన్ 557, పి.మనస్విని 556, ఎస్.శ్రేణిరెడ్డి 554, వీరేంద్ర 551, చరణ్‌తేజ 551, యశ్వంత్ 550, సోనాలి వైష్ణవి 550 మార్కులు సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఎం.రాంరెడ్డి, చైర్మన్ బి.హిమవంతరెడ్డి, డైరెక్టర్ వరప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు అంతోని, ఉపాధ్యాయులు అభినందించారు.

సత్తా చాటిన సాందీప్ విద్యార్థులు

నల్లగొండ పట్టణంలోని సాందీప్ హైస్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో ప్రతిభ కనబర్చారు. 42 మంది విదార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలో ఒక విద్యార్థి 566 మార్కులు సాధించాడు. 500 మార్కులు 20 మంది విద్యార్థులు సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సాందీప్ పాఠశాల వ్యవహర్త గానూతుల సత్యనారాయణరెడ్డి , ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రతిభ కనబర్చిన 'ఓక్ ట్రీ'

రామగిరి(నల్లగొండ): పదో తరగతి ఫలితాల్లో నల్లగొండ ఓక్ ట్రీ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటారు. 45 మంది విద్యార్థులకు గాను 45 మంది పాసై నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలకు చెందిన కొప్పుల అక్షయ 577, పెనుగొండ సుహాస్ 573, ఒప్పురాజు అగస్త్య 567, గంజి హారిక 567, చెరుకు యశ్వంత్ 565, బందారు దేవహర్షిణి 564, ఏదుళ్ల హరీష్‌రెడ్డి 564, మోదుగు జశ్వంత్‌రెడ్డి 560, ఉప్పల లక్ష్మీప్రణతి 560 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గింజల నరేందర్‌రెడ్డి, డైరెక్టర్ గడ్డం మంగారెడ్డి విద్యార్థులను అభినందించారు.